మారో ప్రజా సంకల్పం
Maro Praja Sankalpam • Main Edition



మ్యానువల్‌గా కుల ధ్రువపత్రాలు ఇవ్వాలి

- మాజీ మంత్రి కన్నబాబు
- ఎస్‌ఈసీ సమావేశంలో పాల్గొన్న వైయస్‌ఆర్‌సీపీ నేతలు

విజయవాడ: ఎస్‌ఈసీ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. వైయస్‌ఆర్‌సీపీ నుంచి మాజీ మంత్రి కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు టీజేఆర్ సుధాకర్ బాబు, కాసు మహేశ్వరరెడ్డి, వైయస్‌ఆర్‌సీపీ నేత నారాయణమూర్తి హాజరయ్యారు. అనంతరం కన్నబాబు మీడియాతో మాట్లాడుతూ.. ''ఎన్‌వోసీలు కుల ధ్రువ పత్రాలు ఇవ్వడం లేదు. కుల ధ్రువ పత్రాలు తప్పుల తడకగా ఉన్నాయి. మా దగ్గర ఆధారాలన్నీ ఎస్‌ఈసీకి ఇచ్చాం.. ఆన్‌లైన్ కాకుండా మ్యానువల్‌గా కుల ధ్రువపత్రాలు ఇవ్వాలని కోరాం. అభ్యర్థి నో డ్యూ సర్టిఫికెట్ తీసుకుంటే సరిపోతుంది.. కానీ మొత్తం తీసుకోవాలని నిబంధన పెడుతున్నారు.. నామినేషన్ వేయకుండా అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నా రు'' అని మండిపడ్డారు. ''ఆన్‌లైన్‌లో సభలకు పర్మిషన్ ఇచ్చేవిధంగా అవకాశం ఇవ్వాలి. కౌంటింగ్, పోలింగ్ ప్రాంతాల్లో పారా మిలిటరీ సిబ్బందిని ఉపయోగించాలి. సమస్యత్మక ప్రాంతాల్లో పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లను దూరంగా మార్చేశారు. పారదర్శకమైన ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. నోటిఫికేషన్ వచ్చిన దగ్గర నుంచి మద్యంపై చర్యలు తీసుకొనే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరాం'' అని కన్నబాబు తెలిపారు.